క్లుప్తంగా

నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి రూరల్ : స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని బిసి కాలనీలో గల శ్రీనివాసం హిల్స్ అపార్ట్‌మెంట్ వద్ద శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఉత్సవాల్లో గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ సీతా రాములను దర్శించుకున్నారు. అనంతరం అపార్ట్‌మెంట్ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను వారు ఎమ్మెల్యేకు తెలియజేశారు. వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వేణుగోపాల్, అక్కిదాసు కిరణ్ తదితరులున్నారుస్థానిక బుర్రిపాలెం రోడ్డులోని బిసి కాలనీలో గల శ్రీనివాసం హిల్స్ అపార్ట్‌మెంట్ వద్ద శ్రీరామ నవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్సార్‌సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని సీతారాములను దర్శించుకున్నారు. అనంతరం అపార్ట్‌మెంట్ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడారు. స్థానికంగా ఉన్న పలు సమస్యలను వారు ఎమ్మెల్యేకు తెలిపారు. వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, వేణుగోపాల్, అక్కిదాసు కిరణ్ కుమార్ తదితరులున్నారు.

ఓటు ఆవశ్యకత తెలుసుకోండి



తెనాలి అర్బన్ : ఓటు ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న సూచించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు తెనాలి ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం ఓటుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్టీసీ బస్సులోకి వెళ్లి ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అలాగే ఉద్యోగులకు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాధాన్యత ఉందని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనూష, ఏసీపీ సుబ్బారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామచంద్రరావు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు కొల్లిపర మండలంలో రోడ్ షో

తెనాలి అర్బన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్‌సీపీ తెనాలి నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు కొల్లిపర మండల పరిధిలోని మున్నంగి, పిడపర్రు, పిడపర్తి పాలెం గ్రామాల్లో రోడ్డు షో నిర్వహించనున్నట్లు పార్టీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మద్యం విక్రేత అరెస్టు



ప్రత్తిపాడు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ప్రత్తిపాడు పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ వి.సోమేశ్వరరావు తెలిపిన ప్రకారం.. ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామానికి చెందిన బొడ్డు నరేష్ బోయపాలెంలో మద్యం విక్రయించేందుకు వెళుతూ, ఆటో కోసం మెయిన్ రోడ్డుపై వేచి ఉన్నాడు. పక్కా సమాచారం అందడంతో ఎస్ఐ సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. అతని వద్ద అక్రమంగా 180 ఎం.ఎల్. పది మద్యం బాటిళ్లను గుర్తించారు. ఈ మేరకు అతనిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురువారం తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

ఫైర్ సిబ్బంది మాక్‌డ్రిల్

పొన్నూరు: పెట్రోల్ బంకులలో, వంట గ్యాస్ గోడౌన్‌లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పొన్నూరు అగ్నిమాపక కేంద్రాధికారి కె. ప్రసాదరావు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా గురువారం పట్టణంలోని పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీ గోడౌన్‌లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శనలిచ్చారు. ప్రసాదరావు మాట్లాడుతూ వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రమాదాలు సంభవించినపుడు జాగ్రత్తలు పాటించాలని, అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనతో అభివృద్ధి

- సంక్షేమంతో పాటు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం
- అందుబాటులో ఉంటూ చేతనైనంత సేవ చేస్తున్నా
- పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి ఇక్కడ ఏవైనా పరిశ్రమలు తెచ్చారా?
- ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి : పేద, మధ్యతరగతి ప్రజలకు అవసరమైన సంక్షేమాన్ని అందిస్తూనే నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యానికి ప్రభుత్వం భరోసానిస్తోందని తెనాలి వైసీపీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ స్పష్టంచేశారు. మౌలిక సదుపాయాల కల్పనలో చేసిన అభివృద్ధి నిజమైన ప్రగతి అనేది తన భావనగా చెప్పారు. గంగానమ్మపేటలోని మెడికల్ అసోసియేషన్ ఆవరణలో గురువారం శ్రీవెంకటేశ్వర కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ సభ్యులతో ఏర్పాటైన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ ప్రతిపక్ష అభ్యర్థినీ, తనను పోల్చిచూడాలని ఎమ్మెల్యే శివకుమార్ చెప్పారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పదేళ్లు ఎమ్మెల్యేగా చేసిన వ్యక్తి, తెనాలిలో పారిశ్రామికంగా ఎలాంటి అభివృద్ధి చేశారు? ఏవైనా పరిశ్రమలు వచ్చాయా? ఉద్యోగాలను కల్పించారా? అని ప్రశ్నించారు. గత అయిదేళ్లలో తాను పేద, మధ్యతరగతి వర్గాలకు రూ.1800 కోట్ల సంక్షేమాన్ని అందించినట్లు గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో సచివాలయం, ఆర్‌బీకేలు, విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలు కనిపిస్తాయని చెప్పారు. తెనాలిలోని 320 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించామని గుర్తుచేశారు. ప్రత్యేక వైద్యులతో సహా సిబ్బందిని నియమించామని తెలిపారు. పట్టణంలో మరో మూడుచోట్ల పట్టణ అర్బన్ ఆరోగ్య కేంద్రాలను నియమించామని చెప్పారు. ప్రతి కేంద్రంలో డాక్టరుతో సహా ఏడుగురు సిబ్బంది, 64 రకాల వైద్యపరీక్షలు చేస్తూ ఇప్పటికే ప్రజల ఆదరణ పొందుతున్నారని ఎమ్మెల్యే చెప్పారు. పీహెచ్‌సీలను ఆధునీకరించి, కొల్లిపరలో రూ.9 కోట్లకు పైగా వ్యయంతో 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రానికి భవన సముదాయం నిర్మించామని చెప్పారు. ఫలితంగానే నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డు ఉంటే పేదలకు రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని వివరించారు. నాడు-నేడు పథకంలో ప్రభుత్వ పాఠశాలల్ని కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్ది నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించటం అభివృద్ధి కాదా? అని ప్రశ్నించారు. రెండు దశల్లో విజృంభించిన కరోనా సమయంలో మెడికల్ షాపుల వద్ద రద్దీని క్రమబద్ధీకరించటానికి తాను అసోసియేషన్‌తో కలిసి పనిచేశానన్నారు. నియోజకవర్గంలో గరిష్టంగా సంక్షేమాన్ని అందించటమే కాక పేద ఆర్యవైశ్యులు వెయ్యిమందికి ఇళ్లస్థలాలను ఇవ్వగలిగానని ఎమ్మెల్యే శివకుమార్ చెప్పారు. అసోసియేషన్ వ్యవహారాల్లో ఎన్నడూ జోక్యం చేసుకోలేదని, ఎలాంటి చందాలు వసూలు చేయలేదన్నారు. స్థానికుడైనందున అందరికీ చేతనైనంత మంచిని చేశానని, దీనిని దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో తనకు మద్దతు నివ్వాలని విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ నాయకులు ఎస్.వెంకటకుమార్, టి.స్వరూప్‌కుమార్, సీహెచ్ విజయ్‌కుమార్, హోల్‌సేల్ వింగ్ చైర్మన్ ఎం.శ్రీధర్, రీటైల్ వింగ్ చైర్మన్ ఎస్.చంద్రశేఖరరావు, వైస్‌చైర్మన్ రవీంద్రబాబు, అసోసియేషన పాలకవర్గాల సభ్యులు పాల్గొన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తెనాలి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు, వైసీపీ పట్టణ క్లస్టర్-1 అధ్యక్షుడు మద్దాళి శేషాచలం పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కోసం వైఎస్సార్‌సీపీని గెలిపించాలి

తెనాలి నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని సతీమణి పుష్ప



కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్ సతీమణి పుష్ప

తెనాలి అర్బన్ : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలని తెనాలి నియోజకవర్గ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ సతీమణి పుష్ప కోరారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని శివకుమార్ సతీమణి పుష్ప, మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక కోరారు. 12వ వార్డు తోటవారి వీధి-1 నుంచి గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేసిన సంక్షేమం, అభివృద్ధిని తెలియజేసి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కొర్ర యశోద, వైఎస్సార్‌సీపీ నాయకులు రాళ్ళబండి సుష్మ, రాళ్ళబండి కిషోర్, తాడిబోయిన రమేష్, అత్తోట కిషోర్, దేవరపల్లి కిషోర్‌కుమార్, బేతాళ కిషోర్, బేతాళ బసవయ్య, అత్తోట ఆనంద్, రాంబాబు, జయకృష్ణ, నాగరాజు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

ఎనికల ప్రచారంలో అన్నాబత్తుని సత్యనారాయణ



ఇంటింటి ప్రచారం చేస్తున్న సత్యనారాయణ, పార్టీ నేతలు

తెనాలి రూరల్ : వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ తనయుడు అన్నాబత్తుని సత్యనారాయణ చౌదరి అన్నారు. రూరల్ మండల గ్రామం బుర్రిపాలెంలో గురువారం సాయంత్రం ఆయన పార్టీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి వారికి గత ఐదేళ్లలో అందించిన పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ప్రజలతో మాట్లాడుతూ కరోనా సమయంలో దేశంలో పలు రాష్ట్రాలు ఆర్థిక భారంతో సతమతం అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగే విధంగా చర్యలు చేపట్టారన్నారు. గ్రామ స్థాయిలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి దేశానికే ఆదర్శంగా పాలనను అందించారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుకు వేసి తన తండ్రి అన్నాబత్తుని శివకుమార్‌ను, ఎంపీ అభ్యర్థి కిలారి వెంకటరోశయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీ గోపిశెట్టి రమాదేవి, అడుసుమల్లి అజయ్, రాచపూడి కనకరత్నం, ఎలీషా, డల్లి మధు, ప్రేమ్‌కుమార్, కూరపాటి రవి, కుమ్మరి వెంకటరత్నం, దోమ బాబూరావు, ప్రసాదం సురేష్, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఆరోగ్య ఫార్మారంగాల్లో ఫార్మాసిస్టులది కీలక పాత్ర



గుంటూరు రూరల్: ఆరోగ్య ఫార్మా పరిశ్రమల రంగాల్లో ఫార్మాశిస్టులది కీలక పాత్రని నాట్కో ఫార్మా లిమిటెడ్ హెచ్‌ఆర్ మేనేజర్ డాక్టర్ పి.రంజిత్‌కుమార్ తెలిపారు. గురువారం నగర శివారుల్లోని లాం నందున్న చలపతి ఫార్మశీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫార్మాస్యూటికల్ పరిశ్రమల్లో కేరీర్ అవకాశాల అన్వేషణ అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫార్మాస్యూటికల్ పరిశ్రమ ప్రపంచంలోని అత్యంత పోటీతత్వ, డైనమిక్ రంగాల్లో ఒకటని తెలిపారు. ఫార్మశీ డైనమిక్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్ అని తెలిపారు. ఈ రంగంలో ప్రతి స్థాయిలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ తాజా ఫార్మశీ గ్రాడ్యుయేట్‌లు కెరీర్ మార్గం విభిన్నంగా అన్వేషించాలన్నారు. కళాశాల అధ్యాపకులు తదితరులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు.

ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు



ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్‌కు హారతులు ఇస్తున్న మహిళలు



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్

- వైఎస్సార్‌సీపీతోనే అందరికీ న్యాయం
- చంద్రబాబు అబద్ధపు హామీలు నమ్మకండి
- ప్రచారంలో బ్రహ్మరథం పట్టిన ఆయా గ్రామస్తులు
- ఎన్నికల రోడ్ షో ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్

వల్లభాపురం (కొల్లిపర): ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు చేరాయని, సంక్షేమాభివృద్ధితో సుపరిపాలన అందించారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. కొల్లిపర మండలంలో వల్లభాపురం, అత్తులూరివారిపాలెం, దంతులూరు, కుంచవరం ఆయా గ్రామాలల్లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంలో తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ ఆయా గ్రామ నాయకులతో కలసి రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. వల్లభాపురంలో మహిళలు ఎమ్మెల్యే అభ్యర్థికి శివకుమార్‌కు హారతులిచ్చి విజయం తిలకం పెట్టారు. వల్లభాపురంలో పార్టీ శ్రేణులతో కలసి పేరంటాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి , యువత తెచ్చిన కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి శివకుమార్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తెనాలి నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల రూపంలో ప్రజల బ్యాంక్ అకౌంట్లలో రూ.1800 కోట్లు జమ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. కష్టాల్లో ఉన్న ప్రజలను జగన్ అన్ని విధాలా ఆదుకున్నారని చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో పేద ప్రజలకు సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా తప్ప గ్రామాల్లో అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అందించిన దాఖలాలు లేవన్నారు. ఎవరి పాలనలో మేలు జరిగిందో ఒక్క సారి ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. సీఎం జగన్ సహకారంతో తెనాలి నియోజక వర్గంలో ఇప్పటి వరకు ఏ ఎమ్మెల్యేలు ఇవ్వని విధంగా కనివిని ఎరగని విధంగా 27వేల పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు అందించి వారికి స్థలాల పట్టాలు కూడా అందించటం జరిగిందన్నారు. ఇంత సంక్షేమం అందించటమే కాకుండా నిత్యం ప్రజలల్లో ఉండటం వల్ల రోడ్ షో లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ఘనంగా స్వాగతం పలుకుతున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అవుతు పోతిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ అవుతు శేకరరెడ్డి , ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, సర్పంచ్‌లు వల్లభాపురం నిర్మల, గుంటుపల్లి జమున, జ్యోతల బాగ్యమ్మ , వరికూటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మాకిరెడ్డి శివరామిరెడ్డి , లంకిరెడ్డి అప్పిరెడ్డి, అవుతు నగేష్‌రెడ్డి, అవుతు సీత, వంగా సుధాకరరెడ్డి, గుదిబండి రమేష్‌రెడ్డి, ఆరిగ చంద్రారెడ్డి, అత్తలూరి రమేష్‌బాబు ,అత్తలూరి శ్రీనివాసరావు , మున్నంగి చిన్న పాములు ,దర్శి జక్రయ్య , దర్శి మరియదాసు , మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సాగర్ జలాలతో నిండు కుండలా..



సాగర్ జలాలతో నిండుకుండను తలపిస్తోన్న ఫిరంగిపురం చెరువు.

ఫిరంగిపురం: మండలంలోని పలు గ్రామాల్లోని చెరువుల్లోకి సాగర్ జలాలు చేరుతున్నాయి. దీంతో మండు వేసవిలోనూ తటాకాలు జలకళతో ఉట్టిపడుతున్నాయి. రేపూడిలో చెరువుకు సాగర్ జలాలను తరలిస్తోన్న తీరును గ్రామీణ నీటిపారుదల శాఖ సహాయక ఇంజినీర్ (ఏఈ) శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఫిరంగిపురం. వేమవరం, కండ్రిక, మేరికపూడి, మునగపాడు గ్రామాల్లోని చెరువులను పూర్తి స్థాయిలో సాగర్ జలాలతో నింపామన్నారు. రెండు రోజుల్లో అన్ని గ్రామాల చెరువులకు సాగర్ జలాలను పంపిస్తామన్నారు. దీనిద్వారా మూడు నెలలకు సరిపడా తాగునీటి అవసరాలకు ఎలాంటి ఢోకా ఉండబోదని చెప్పారు.

వైభవం...జల విహార తెప్పోత్సవం



గంగాపూజ కార్యక్రమం

తాడేపల్లిరూరల్ : విజయవాడ ఇంద్రకీలాద్రి ఉపాలయమైన సీతానగరం శ్రీమద్వీరాంజనేయ సమేత శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం సీతారాములకు జల విహార తెప్పోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా దేవస్థాన కార్య నిర్వహణాధికారి కేఎస్ రామారావు గంగాపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థాన అర్చకులు, సిబ్బంది, ఈఈ ఎల్ రమ, ఏఈఓ జంగం శ్రీనివాసరావు, కె. శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి పెరుగుతున్న చేరికలు

- వడ్డెర కాలనీలో పార్టీలో చేరిన వందమంది టీడీపీ కార్యకర్తలు
- పార్టీ కండువాలను కప్పి స్వాగతించిన ఎమ్మెల్యే శివకుమార్



ఎమ్మెల్యే శివకుమార్‌కు గజమాలతో సత్కారం

తెనాలి : సుల్తానాబాద్‌లోని 29వ వార్డులో వడ్డెర కాలనీకి చెందిన వందమంది టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీతో జతకట్టారు. బుధవారం రాత్రి కాలనీలో పండగ వాతావరణంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సమక్షంలో కుంచాల పోతురాజు, కుంచాల గౌరీ, వారి మిత్రబృందం టీడీపీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శివకుమార్ వీరికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేద, మధ్యతరగతి వర్గాల జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ఎలాంటి అవినీతి లేకుండా అందచేస్తున్నారని ఈ సందర్భంగా పోతురాజు, గౌరి వెల్లడించారు. జగన్ మోహన్‌రెడ్డి బాటలో శివకుమార్ నియోజకవర్గంలోని అర్హత కలిగిన పేదలందరికీ సంక్షేమాన్ని అందిస్తుండటం, 27 వేల మందికి ఇళ్లస్థలాలను రిజిస్ట్రేషను పత్రాలు సహా అందజేయటంపై ఆకర్షితులై పార్టీలో చేరినట్టు వెల్లడించారు. ఎమ్మెల్యే శివకుమార్ నియోజకవర్గంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్ట సుఖాల్లో భాగం పంచుకోవటం కూడా తమను ఆకర్షించిందని చెప్పారు. వీరితోపాటు పార్టీలో చేరిన వారిలో తమ్మిశెట్టి సుబ్బారావు, తురకా పుల్లారావు, ఉప్పు రాజ, బత్తుల రమణయ్య, బత్తుల కేశవ, వేముల మోహన్, వేముల విజయ్, వేముల ఈశ్వర్, వేముల మహేష్, తమ్మిశెట్టి శ్రీను, తమ్మిశెట్టి గోపి, తురకా దేవరాజ్, తురకా జీవన్, ఉప్పు ఖాశిమ్మ, తమ్మిశెట్టి కృష్ణవేణి, బండారు ధనలక్ష్మి, నక్కా రమణమ్మ, ఆర్.మణికంఠ, కుంచాల అంజమ్మ, బత్తుల జ్యోతి, ఉప్పు చిన్ని, ఉప్పు శివమ్మ, బటు పార్వతి, బత్తుల శివ, మట్టా శ్రీనివాస్, యువజన విభాగం ఉపాధ్యక్షుడు అమ్రేష్ తదితరులున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జలగం రామకృష్ణ, బూరెల దుర్గాప్రసాద్, పెసర్లంక రమణ, బాణాల రాజేష్‌బాబు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే శివకుమార్ సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

గ్రామాల్లో నీటి సమస్య రానివ్వద్దు

ఎంపీపీ పద్మావతి



కొల్లిపర మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి

కొల్లిపర : వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ భీమవరపు పద్మావతి అధికారులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్థాయి అధికారులు శాఖల వారీగా ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. వేసవి కాలంలో గ్రామాల్లో తాగు నీటి సమస్యలు లేకుండా పంచాయతీ పరిధిలోని చేతి పంపులు బాగుచేయాలని ఎంపీటీసీ, సర్పంచులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి పంచాయతీ పరిధిలో తాగు నీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట పంపులు బాగుచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోని ప్రధాన కూడలిలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతి నిధులు, అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని సూచించారు. సభకు ఎక్కువ శాతం హాజరు కాకపోవటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. రానివారిపై తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాది (ఏప్రిల్) నుంచి దినసరి వేతనం రూ.272 నుంచి రూ.300 పెంచినట్లు ఏపీఓ ఎం.రవి తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేస్తే కూలీలకు పూర్తి వేతనం వస్తుందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 5.30 గంటలకు ఉపాధి కూలీలు పనులకు వచ్చేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో విష్ణుప్రసాద్, పరిపాల ఎవో వి.చంద్రమోహన్, మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, ఈవోపిర్డీ పూర్ణశంకరరావు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

కాకుమాను: పెదనందిపాడు మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన 12 మంది వలంటీర్‌లు గురువారం రాజీనామాలు సమర్పించారు. రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ సునీత శర్మకు తమ రాజీనామాలను అందజేశారు.

నడింపాలెంలో 18 మంది...

ప్రత్తిపాడు: వలంటీర్ల రాజీనామా పర్వం కొనసాగుతుంది. ప్రత్తిపాడు మండలం నడింపాలెంలో వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. నడింపాలెం పంచాయతీలో రెండు గ్రామ సచివాలయాలుండగా మొత్తం 32 మంది వలంటీర్లు విధులను నిర్వర్తిస్తున్నారు. వారిలో నడింపాలెం-1 సచివాలయానికి చెందిన 8 మంది, నడింపాలెం-2 సచివాలయానికి చెందిన 10 మంది వలంటీర్లు గురువారం సాయంత్రం స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు. ఈ మేరకు తమ రాజీనామా పత్రాలను పంచాయతీ సెక్రటరీ ఖాజాకు అందజేశారు. ఆయా సచివాలయాల్లో మిగిలిన వలంటీర్లు కూడా నేడో రేపో రాజీనామా చేయనున్నట్లు తెలిపారు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
90102 23706 (తెనాలి, వేమూరు, రేపల్లె)
99122 25447 (తెనాలి)
Office mail : sakshigntadvt@gmail.com